teluguislam.net


# السنة والأئمة

# ఇమాముల దృష్టిలో సున్నత్

**61వ అంశం : దైవప్రవక్త (స) విధానం ఉండగా తమ సొంత అభిప్రాయాలు, తీర్పులను ప్రక్కన పెట్టాలని ఇమాములందరూ నొక్కి వక్కాణించారు.**

**سئل عن أبي حنيفة رحمه الله تعالى إذا قلت قولا وكتاب الله يخالفه قال اتركوا بكتاب الله فقيل اذا كان خبر الرسول يخالفه؟ قال اتركوا قولي بخبر رسول الله صلى الله عليه وسلم فقيل إذا كان قول الصحابة يخالفه؟ قال اتركوا بقول الصحابة ذكره في عقد الجيد**

"మీమాట ఏదైనా దివ్యఖురాన్‌కు విరుద్ధంగా ఉంటే ఏం చేయాలి?" అని హజ్రత్ ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) గారిని అడగ్గా, "ఖురాన్‌కు ప్రతిగా నా మాటను విడనాడండి" అని ఆయన బదులిచ్చారు. "ఒకవేళ మీపలుకుల్లో ఏదైనా దైవప్రవక్త (సఅసం) విధానానికి వ్యతిరేకంగా అనిపిస్తే ఏం చేయాలి?" అని ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) గారిని ప్రశ్నిస్తే, "దైవప్రవక్త(స) విధానానికి ప్రతిగా నా పలుకును పరిత్యజించండి" అని ఆయన సమాధానమిచ్చారు. " ఒకవేళ ప్రవక్త సహచరుల(ర.అ) పలుకులకు విరుద్ధంగా మీ పలుకులుంటే అప్పుడేం చేయాలి?" అని తిరిగి ప్రశ్నిస్తే, "ప్రవక్త సహచరుల పలుకులను భిన్నంగా ఉండే నా పలుకులను వదిలేసేయండి" అని ఆయన (రహ్మ.లై) నిర్ద్వంద్వంగా సమాధానం ఇచ్చారు. ఈ పలుకు "అఖ్‌దిల్ జైద్"లో ఉంది.[1]

**قال ملك بن انس رحمه الل إنما انا بشر أخطي واصيب فانظروا في رأيي فكل ماوافق الكتاب والسنة فخذواه وكل مالم يوافق فاتركواه ذكره ابن عبدالبر في الجامع(الحديث حجة بنفسه للألباني 79)**

ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (రహ్మ.లై) ఇలా అన్నారు. "నిస్సందేహంగా నేను మానవ మాత్రుణ్ణి. నా పలుకు తప్పు కావచ్చు. ఒప్పు కావచ్చు. కాబట్టి దైవగ్రంథానికి, దైవప్రవక్త సంప్రదాయానికి అనుగుణంగా ఉన్న నా పలుకులను మాత్రమే మీరు పాటించండి. వాటికి విరుద్ధంగా ఉన్న నా మాటల్ని వదిలేయండి"[2]-జామె బయానుల్ ఇల్మ్ (పుస్తకం) లో ఇబ్ను అబ్దుల్ బర్ దీనిని ప్రస్తావించారు.

**عن الشافعي رحمه الله انه كان يقول إذا وجدتم في كتابي خلاف سنة رسول الله صلى الله عليه وسلم فقولوا بسنة رسول الله صلى الله عليه و سلم و دعوا ما قلت و في رواية فاتبعوها ولا تلتفتوا إلى قول أحد ذكرد ابن عساكر و النووي و ابن القيم (حقيقة الفقه رقم الصفحة ٧٥**

---

1. హఖీఖతుల్ ఫిఖ్ (రచన: ముహమ్మద్ జైపూరీ 69)
2. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ: లిల్ అల్బానీ 79

హజ్రత్ ఇమామ్ షాఫయి (రహ్మ.లై) ఇలా వ్యాఖ్యానించారు. నా పుస్తకంలో ఎప్పుడైనా దైవప్రవక్త (సఅసం) విధానానికి విరుద్ధమైన విషయం మీకు కానవస్తే దాన్ని మీరు విడనాడండి. సున్నత్ ప్రకారమే ఆచరించండి- కేవలం దైవప్రవక్త (సఅసం) సంప్రదాయాన్ని మాత్రమే అనుసరించాలనీ, మరో వ్యక్తి మాటలకు ప్రాముఖ్యం ఇవ్వరాదని వేరొక ఉల్లేఖనంలో ఉంది. [1]- ఇబ్నె అసాకిర్, నవవీ మరియు ఇబ్నుల్ ఖయ్యిమ్‌లు దీనిని ప్రస్తావించారు.

**قال الإمام احمد رحمه الله تعالى لا تقلدوني ولاتقلدوا مالكا ولا الشافعي ولا الأوزاعي ولا الثوري و خذ من حيث اخذوا ذكره الفلاني(الحديث حجة بنفسه للألباني رقم الصفحة ٨٠)**

ఇమామ్ అహ్మద్ (రహ్మ.లై) ఇలా అన్నారు. "నన్ను గానీ, ఇమామ్ మాలిక్‌నిగానీ, ఇమామ్ షాఫయీని గానీ, ఇమామ్ అవ్‌జాయినిగానీ, ఇమామ్ సౌరీని గాని అనుసరించకండి. దీనికి బదులు ధర్మాదేశాలను వీళ్ళంతా (ఇమాములంతా) ఎక్కడి నుండి పొందారో మీరు కూడా అక్కడినుండే పొందండి. (అంటే, దైవగ్రంథం మరియు దైవప్రవక్త సున్నత్ నుండి పొందండి)" [2] - ఫలానీగారు (తన గ్రంథమైన హుమమ్ ఉలిల్ అబ్‌సార్' లో) దీనిని ప్రస్తావించారు.

**عن أبي حنيفة رحمه الله تعالى إنه كان يقول إياكم و القول في دين الله تعالى و بالرأى و عليكم باتباع السنة فمن خرج عنها ضل ذكره في الميزان (حقيقة الفقه رقم الصفحة ٧٢)**

ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) ఇలా అన్నారు: " ధర్మం విషయంలో మీ బుద్ధి చూపే మార్గాన్ని అవలంబించటం మానుకోండి. దైవప్రవక్త (సఅసం) విధానాన్ని అవలంబించడాన్ని తప్పనిసరిగా చేసుకోండి. దైవప్రవక్త (సఅసం) విధానం నుండి తప్పినవాడు మార్గభ్రష్టుడైనట్లే" [3] - అల్ మీజాన్‌లో దీని ప్రస్తావన ఉంది.

## 62వ అంశం : ఇమామ్ అబూహనీఫా(రహ్మ.లై) దృష్టిలో హదీసును పాటించటం సన్మార్గం. హదీసుకు విరుద్ధంగా చేయటం అపమార్గం.

**عن أبي حنيفة رحمه الله تعالى إنه كان يقول لم يزل الناس في صلاح مدام فيهم من يطلب الحديث فإذا طلبوا العلم بلا حديث فسدوا ذكره الشعراني في الميزان (حقيقة الفقه رقم الصفحة ٧٠)**

ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) ఇలా అన్నారు. "ప్రజల్లో హదీసు విద్యను ఆర్జించేవారున్నంతకాలం వారు సన్మార్గంపై స్థిరంగా ఉంటారు. హదీసు లేకుండా (ధార్మిక)

1. హఖీఖతుల్ ఫిఖ్ (రచన: ముహమ్మద్ యూసుఫ్ జైపూరీ 75)
2. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ : 80 లిల్ అల్ - బానీ
3. హఖీఖతుల్ ఫిఖ్ 72

teluguislam.net


విద్యార్జన జరిగిననాడు ప్రజల్లో చెడు చోటు చేసుకుంటుంది. కల్లోలం రేకెత్తుతుంది"[1] – షేరానీ గారు మీజాన్‌లో దీనిని పొందుపరిచారు.

## 63వ అంశం : దైవప్రవక్త (స) విధానముండగా అభిప్రాయం కోరే వారిని ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) తీవ్రంగా హెచ్చరించారు.

جاء رجل الى مالك رحمه الله تعالى عن مسألة فقال له: قال رسول الله صلى الله عليه وسلم كذا و كذا فقال الرجل: أرأيت؟ قال مالك: فليحذر الذين يخالفون عن أمره أن تصيبهم فتنة أو يصيبهم عذاب أليم(٦٤-٦٣)
رواه في شرح السنة الجزء الأول رقم الصفحة ٢١٦

ఒక వ్యక్తి ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) సన్నిధికి వచ్చి ఏదో విషయం అడిగాడు. ఈ విషయంలో దైవప్రవక్త (సఅసం) ప్రవచనం ఈ విధంగా ఉంది అని ఆయన వివరించారు. మరయితే ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటీ? అని అడిగాడు ఆ వ్యక్తి. అప్పుడు ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) ఈ ఆయత్ పఠించారు; "ఎవరయితే దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞను వ్యతిరేకించారో వారు, తాము ఏదైనా ఉపద్రవానికి లేదా వ్యధా భరితమైన శిక్షకు లోనయ్యే విషయమై భయపడాలి"[2] – ఈ ఉల్లేఖనం "షరహుస్సున్న" లో ఉంది.

## 64వ అంశం: దైవప్రవక్త(స) సంప్రదాయం గురించి ఇమామ్ షాఫయి (రహ్మ.లై) గారి కొన్ని పలుకులు.

أجمع المسلمون على أن من استبان له سنة عن رسول الله صلى الله عليه وسلم لم يحل له ان يدعها لقول أحد.ذكره ابن القيم و الفلاني(الحديث حجة بنفسه للألباني رقم الحديث ٨٠)

"ఏ వ్యక్తికయితే దైవప్రవక్త (సఅసం) సంప్రదాయమేమిటో తెలిసిపోయిందో అతను ఎవరేని అభిప్రాయం కోసం సున్నతె రసూల్‌ని ప్రక్కన పెట్టడం ధర్మసమ్మతం కాదు అనే విషయంలో ముస్లిములందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది".[3] – ఇబ్నెఖయ్యిమ్, ఫలానీలు దీనిని గురించి ప్రస్తావించారు.

اذا رأيتموني اقول قولا وقد صح عن النبي صلى الله عليه وسلم خلافه فاعلموا ان عقلي قد ذهب.ذكره ابن ابي حاتم وابن عساكر(وجوب العمل بسنة رسول الله للشيخ عبد العزيز بن باز رقم الحديث ٢٤)

"మహనీయ ముహమ్మద్(సఅసం) వారి సహీహ్ హదీసుకు విరుద్ధంగా నేనెప్పుడయినా మాట్లాడటం చూస్తే నా బుద్ధి తికమక పడిందని భావించండి"[4] – ఇబ్నె అబీ హాతిమ్ మరియు అసాకిర్ దీనిని ప్రస్తావించారు.

---

1. హఖీఖతుల్ ఫిఖ్ 70 (2) షర్‌హుస్సున్న మొదటి భాగం 216
3. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ:లిల్ అల్‌బానీ80 (4) వుజూబుల్ అమలి బిస్సున్న ఇబ్నెబాజ్ 24

**عن الشافعي رحمه الله تعالى انه كان يقول اذا صح الحديث فهو مذهبي وفي رواية إذا رأيتم كلامي يخالف الحديث فاعلموا بالحديث واضربوا بكلامي الحائط ذكره في عقد الجيد (حقيقه الفقه رقم الحديث ٧٤)**

హజ్రత్ ఇమామ్ షాఫయి (రహ్మ.లై) తెలిపారు. "ఎప్పుడయినా సహీహ్ హదీసు నాకు లభిస్తే అదే నా మతమనుకుంటాను". ఇంకా ఇలా అన్నారు. " నా మాట హదీసుకు విరుద్ధమైనదని మీరు గ్రహిస్తే హదీసును అవలంబించండి. నా మాటను గోడకేసి కొట్టండి"[1] - దీని ప్రస్తావన 'అఖ్‌దిల్ జైద్' లో ఉంది.

## 65వ అంశం: ఒకరి అభిప్రాయం కొరకు దైవప్రవక్త(స) విధానాన్ని పరిత్యజించటం వినాశానికి తార్కాణమన్నారు ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై)

**قال الإمام احمد رحمه الله تعالى: من رد حديث رسول الله فهو على شفا هلكة. ذكره ابن الجوزي** (رقم الصفحة ٢١٦)

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై) ఇలా అన్నారు: "ఎవరయితే దైవప్రవక్త (సఅసం) గారి హదీసును త్రోసిపుచ్చాడో అతడు వినాశపు అంచున నిలబడి ఉన్నాడు". దీనిని ఇబ్నుల్ జవ్‌జీ ప్రస్తావించారు.[2]

**وقال: رأي الأوزاعي ورأي مالك ورأي أبي حنيفة كله رأيٌ وهو عندي سواءٌ وإنما الحجة في الأثار. ذكره ابن عبد البر في الجامع**

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు: "ఇమామ్ అవ్‌జాయి, ఇమామ్ మాలిక్, ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) లలో ఎవరేం చెప్పినా అది వారి అభిప్రాయం మాత్రమే. నా దృష్టిలో వారందరి స్థాయి ఒక్కటే. ప్రామాణికమైనదీ, అంతిమమైనదీ ఏదైనా ఉందంటే అది సున్నతె రసూల్ (సఅసం) మాత్రమే' ఇబ్నె అబ్దుల్ బర్ జామెలో దీనిని ప్రస్తావించారు.

---

1. హఖీఖతుల్ ఫిఖా 74
2. మొదటిభాగం 216